www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 23 | మార్చి | 2025
పేజీలు 8

చిన్నప్పుడే నాటుకున్న దేశభక్తి బీజం
యుక్త వయసులో పోరుసలిపిన తేజం
తెల్లదొరలను గడగడలాడించిన ధైర్యం
మాతృభూమి కోసం ప్రాణం
తృణప్రాయమన్న త్యాగం
నవ్వుతూ ఉరికంభమెక్కిన ధీరోదత్తం
మరణించి దశాబ్దాలు గడిచినా
మరువలేని తేజస్సు
ఇప్పటికీ భగత్‌సింగ్ అంటే
ఓ ఉత్తేజం.. ఓ ఉద్యమం
ఇంక్విలాబ్ అంటూ నినదించిన
యువ కిషోరం
94వ వర్ధంతి వేళ
అందుకో మా లాల్ సలాం..



# అభ్యుదయం.. అధ్యయనం.. ఆచరణ

## అదే భగత్‌సింగ్‌కు సరైన నివాళి

భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో తమ ప్రాణాలను కోల్పోయారు. అనన్య త్యాగాలకు వెనుకాడలేదు. 200 సంవత్సరాల బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడాలని ఈ దేశ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చాలని కలలు కన్నారు. తమదైన పంథాలో వివిధ రూపాలలో పోరాటాలు నిర్వహించారు. కొందరు శాంతి మార్గాన్ని ఎన్నుకుంటే మరికొందరు తుపాకికి తుపాకే సమాధానమంటూ సాయుధ పోరును ఎంచుకున్నారు. సాయుధ పోరును ఎంచుకున్న వారిలో భారతదేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నతుడు, మహనీయుడు భగత్‌సింగ్. 23 ఏళ్ల చిరుప్రాయంలోనే నవ్వుతూ ఉరికంభమెక్కుతూ ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినదించిన త్యాగశీలి. భగత్‌సింగ్ మరణించి 94 సంవత్సరాలు గడిచినా ఆ పేరే యువతకు ఓ ప్రేరణ, ఓ అలజడి, ఓ దిక్సూచి. చిన్నప్పుడే తన తాతతో పొలానికి వెళ్లి గింజలు నాటితే మొలకలు వచ్చి మొక్కలైనట్లు తుపాకీ గుండ్లు నాటితే తుపాకులు పుట్టవా అని ప్రశ్నించిన ఆలోచనశీలి. భారతదేశ ప్రజలను అష్టకష్టాలు పెడుతుంటే చలించిన భగత్‌సింగ్ తనదైన పంథాలో పోరాడి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించాడు. తన స్నేహితులు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లతో కలిసి మరణించే ముందు కూడా భారతదేశం దాస్యశృంఖలాలను తెంచాలని బ్రిటిష్ వారిని ఈ దేశం నుంచి పారద్రోలాలంటూ నినదించారు. అందుకే ఈ దేశ యువతకు ఆదర్శమయ్యాడు. భగత్‌సింగ్ జీవించింది 23 ఏళ్లే అయిన ఆయన జీవితం నుంచి తెలుసుకోవాల్సింది చాలా ఉంది. అభ్యుదయం, అధ్యయనం, ఆచరణ అదే ఆయన నమ్మిన సిద్ధాంతం. అభ్యుదయపు ఆలోచనలతో ఈ సమాజాన్ని చూడాలన్నదే భగత్‌సింగ్ అభిమతం. అందుకే ఆయన అన్నాడు కుల మతాలు దేవుళ్లు కలవారల సృష్టేనని మనుషులంతా ఒకటేనని అంతరాలు తొలగాలని నినదించారు. నేటి యువత అధ్యయనానికి దూరమవుతున్నది. పెరిగిన పాశ్చాత్య విష సంస్కృతి తో పాటు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం యువత మస్తిష్కాన్ని కుచించుకుపోయేలా చేస్తుంది. తన అనే భావన నుంచి మనం, మన అనే భావన వైపుకు యువత ఆలోచనలు సాగేలా చేయడం లేదు. ఈ సమాజం గురించి కాకుండా క్షణిక సుఖాల కోసం వెంపర్లాడుతున్నారు. ఇప్పటి యువతకు సమాజం, సమాజంలోని అంతరాలు ప్రజల ఇతి బాధలు పట్టడం లేదు. ఎంతసేపటికీ మనం ఎంతగా జీవితాన్ని ఎంజాయ్ చేయగలం అందుకు మనం ఏమి చేయాలన్నదే ఇప్పుడు వారి మదిని తొలస్తున్నది. తల్లిదండ్రులు సైతం ఇటువంటి ఆలోచనలకు ఊతమిస్తున్నారు. నీకెందుకులే అన్న ఓ మాట యువతపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నది. అందుకే పక్కవారి గురించి ఆలోచించడం గురించే మరిచిపోతున్నారు. మహనీయులను స్మరించుకుంటూ వారి బాటలో నడవాలన్న ఒక సూచన ఎందుకో యువత ముందుకు రావడం లేదు. ఈ దేశంలోని రుగ్మతలను రూపుమాపడం కోసం ఆర్థిక అంతరాలను తొలగించడం కోసం ఎవరో ఒకరు పోరాడాలి. అది నా వాళ్లు కాకుండా ఉంటే బాగుండు అనే భావన బలపడుతుంది.




యువత అధ్యయనం, అభ్యుదయమే కాదు ఆచరణ శూన్యం. నూటికి యాభై శాతదం ఉన్న యువత నైరాశ్యంలోకి గురైతే దేశ భవిష్యత్తే ప్రశ్నార్థకమవుతుంది. ఇప్పటికే మతం మత్తులోకి యువతను దించుతున్నారు. అన్నింటికి ఓ విభూది బొట్టో, జై శ్రీరాం నినాదమో పరిష్కార మార్గమనుకుంటున్నారు. అందాల్సిన ప్రతి ఫలం అందక పోతే కర్మ అని వదిలేస్తున్నారు. ఆ ప్రతిఫలం మన హక్కు దానిని గుంజుకునేందుకు కలబడదామన్న ఆలోచన రోజు రోజుకు చచ్చిపోతుంది. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాడాల్సిన యువత ఏదో ఒక మత్తులో జోగుతున్నది. భగత్‌సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా పెద్ద ఎత్తున నినదించడమే కాదు భగత్‌సింగ్ ఆశయ సాధన కోసం పునరంకితం కావాలి. అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం అడుగులు పడాలి. మతం మత్తులో నుంచి మనిష్టమొచ్చిన రీతిలో పాలన చేయాలన్న పాలకుల దుశ్చర్యలకు వ్యతిరేకంగా జనాన్ని చైతన్యపర్చాలి. గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజం గురించి ఆలోచన చేయాలి. అదే భగత్‌సింగ్‌కు ఇచ్చే సరైన నివాళి.

-ప్రజాపక్షం/ఖమ్మం

## సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ




2 లో

## మానవీయ దృక్పథంతో పనిచేసిన శిక్షణా కలెక్టర్

-వరదల సమయంలో అద్భుతమైన పనితీరు -జిల్లాలో ఉత్తమ సేవలు
-శిక్షణ కలెక్టర్ వీడ్కోలు కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



## సంస్థాగత బలోపేతమే

# లక్ష్యంగా కార్యాచరణ




**ప్రజాపక్షం/ఖమ్మం :** సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల మండల, జిల్లా మహాసభలను సకాలంలో పూర్తి చేయాలని ఆయన కోరారు. ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు, పట్టణ, నగర కార్యదర్శుల సంయుక్త సమావేశం శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. శింగు నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి ప్రజా సంఘాల నిర్మాణం చేపట్టాలన్నారు. ఏప్రిల్ చివరి నాటికి అన్ని ప్రజా సంఘాల మహాసభలను పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది సిపిఐ శత వసంత ఉత్సవాలు జరుగుతున్నాయని శత వసంత ఉత్సవ జాతీయ స్థాయి ముగింపు సభ ఖమ్మంలోనే జరగనున్నందున పార్టీ మహాసభలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామస్థాయిలో సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రైతుల, వ్యవసాయ కార్మికుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని పాలకులు గ్రామీణ ప్రాంత సమస్యలపై దృష్టి సారించడం లేదన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని హేమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. యువజన విద్యార్థులు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. డిసెంబర్ 26న జరిగే శత వసంత ఉత్సవ ముగింపు సభకు జిల్లా నుంచి రెండు వేల మంది జనసేవాదళ్ కార్యకర్తలను తయారు చేయాలని ఈలోపు జిల్లా వ్యాప్తంగా శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయాలని హేమంతరావు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ మృతితో గొప్ప మహనీయుడ్ని కోల్పోయాం



**ప్రజాపక్షం/ఖమ్మం :** భగత్‌సింగ్ మృతితో భారతదేశం గొప్ప మహనీయున్ని, మేధావిని కోల్పోయిందని పిడిఎస్‌యు మాజీ అధ్యక్షులు, మాస్‌లైన్ నాయకులు ఆవుల అశోక్ తెలిపారు. భారత స్వాతంత్ర సంగ్రామంలో పోరాడిన సాయుధ విప్లవ వీరుల్లో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు ఒక ప్రత్యేకత ఉందని దేశం ఎన్నటికి మరువలేని మహనీయులు వారన్నారు. శనివారం పులిపాటి ప్రసాద్ కళాశాలలో జరిగిన భగత్‌సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా పిడిఎస్‌యు ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. పృధ్వీ అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో అశోక్ మాట్లాడుతూ కుల, మత విద్వేషాలకు వ్యతిరేకంగా పోరాడిన భగత్‌సింగ్ నేటి యువతకు ఆదర్శమన్నారు. ఆయన చూపిన తెగువ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని నేటి యువతరం చైతన్యవంతులై బహుముఖ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో పివోడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు ఝాన్సీ, పివైఎల్, పిడిఎస్‌యు నాయకులు వెంకట్, రాకేష్, రవీంధర్, సందిప్, వెంకటేష్, మల్సూరు, అఖిల, స్పందన, శైలజ, రాకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మానవీయ ధృక్పథంతో పనిచేసిన శిక్షణా కలెక్టర్


**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** విధి నిర్వహణలో మానవీయ ధృక్పథం చూపించే అధికారి శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ట అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట వీడ్కోలు సన్మాన సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క సివిల్ సర్వెంట్ తొమ్మిది నెలల నుంచి 12 నెలల వరకు శిక్షణ కలెక్టర్‌గా పని చేస్తారన్నారు. సివిల్ పరీక్షలో ఎంపికైన తర్వాత మొదటి రోజు ట్రైనీ కలెక్టర్‌గా వచ్చినప్పుడు తనకు చాలా భయమేసిందని కలెక్టర్ తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. సెప్టెంబర్ నెలలో భారీ వరదల సమయంలో ప్రజలకు ఆహారం, త్రాగునీరు సరఫరా చేయడంలో ట్రైనీ కలెక్టర్ కీలక పాత్ర పోషించారన్నారు. ట్రైనీ కలెక్టర్‌గా మోడల్ అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో గార్డెనింగ్ ఏర్పాటు, కోడింగ్ ల్యాబ్ ఏర్పాటు, లైబ్రరీ నిర్మాణం, మహిళా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కంప్యూటర్ శిక్షణ, ఐటి ల్యాబ్ ఏర్పాటు, పిల్లలకు ఐటి శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారని కలెక్టర్ ప్రశంసించారు. ప్రజలతో మమేకమయ్యే తీరు, పిల్లలతో మాట్లాడటం చాలా సార్లు గమనించామని ప్రజలకు సహాయం చేయాలని ధృక్పథం ట్రైనీ కలెక్టర్‌లో అధికంగా ఉందన్నారు. ఖమ్మంజిల్లా ట్రైనీ కలెక్టర్‌గా ఏడాది కాలం అద్భుతమైన సేవలను అందించినందుకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. శిక్షణ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట మాట్లాడుతూ గత ఎనిమిది నెలల కాలంలో ఖమ్మంజిల్లా ట్రైనీ కలెక్టర్‌గా చేయడం తన అదృష్టమన్నారు. పరిపాలన ఎలా చేయాలి, అధికారులు, సిబ్బందితో ఎలా పని చేయించుకోవాలి, ప్రజలకు వసతుల కల్పనకు ఎలా కృషి చేయాలి వంటి అనేక అంశాలను జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది నుంచి నేర్చుకోవడం జరిగిందన్నారు. టిజివో సెక్రటరీ సత్యనారాయణ, డిఎంఅండ్‌హెచ్‌వో కళావతిబాయి, డిపివో ఆశాలత తదితరులు ట్రైనీ కలెక్టర్‌తో పనిచేసిన అనుభవాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈవో దీక్షారైనా, డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ వర్ధంతిని జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/ఖమ్మం :** అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జరిగే భగత్‌సింగ్ 94వ వర్ధంతిని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా రవీందర్ కోరారు. భగత్‌సింగ్ వర్ధంతి పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పాలకులు యువజన వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అడుగంటిపోతున్నా పట్టించుకోవడం లేదన్నారు. భవిష్యత్తు తరాల కోసం నేటి యువతరం భగత్‌సింగ్ స్ఫూర్తితో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు దామళ్ల రాము, ఆకుల రమేష్, శ్రీను, రామారావు, మున్నా పాల్గొన్నారు.

# క్యూఆర్ కోడ్‌తో.. రేషన్ కార్డులు..!




**ప్రజాపక్షం/చింతకాని :** కొత్తగా వచ్చే రేషన్ కార్డులను క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ కార్డుల రూపంలో పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఆ కార్డు వల్ల కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఏటిఎం కార్డు సైజులో ఉండే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. చిరగకుండా , తడవకుండా ఉండేలా వీటిని రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### స్కాన్ చేస్తే పూర్తి సమాచారం...

ప్రస్తుతమున్న కార్డులన్నీ మహిళల పేర్లతోనే ఉన్నాయి. నూతనంగా వచ్చే స్మార్ట్ కార్డులు కూడా మహిళల ఫోటోతో పంపిణీ చేయనున్నట్లు తెలుస్తోంది. కార్డును రేషన్ దుకాణం వద్ద స్కాన్ చేయగానే ఇంట్లో ఎంత మంది సభ్యులున్నారు, రాయితీ బియ్యం ఎన్ని కిలోలు తదితర అంశాలతో కూడిన సమాచారం వస్తుంది. ప్రస్తుతం అందించే సంక్షేమ పథకాలను కూడా ఈ కార్డులోనే పొందుపరచనున్నట్లు తెలుస్తోంది.

### త్వరలో సన్న బియ్యం...

స్మార్ట్ రేషన్ కార్డులతో ఉగాది పండగ నుంచి జిల్లాలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వసతి గృహాలు, పాఠశాలల్లో సన్న బియ్యం వినియోగిస్తున్నారు.వచ్చే కోటా నుంచే ఉచితంగా సన్న బియ్యం అందనుందనే సమాచారంతో పేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### ఉమ్మడి జిల్లాలో రేషన్ కార్డుల వివరాలు

| జిల్లా | రేషన్ కార్డులు | బియ్యం (మెట్రిక్ టన్నులు) |
|---|---|---|
| ఖమ్మం | 4,11,428 | 7,230.38 |
| భద్రాద్రి కొత్తగూడెం | 2,94,522 | 5,364.29 |

## మళ్లీ గ్రామ రెవెన్యూ వ్యవస్థ

### - రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలన అధికారులు



**ప్రజాపక్షం/ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వం తిరిగి గ్రామ రెవెన్యూ వ్యవస్థకు పునర్జీవం కల్పించింది. శనివారం 10,954 గ్రామ స్థాయి అధికారుల పోస్టులకు సంబంధించి ఉత్తర్వులను జారీ చేశారు. గతంలో విఆర్‌వో, విఏవోల పోస్టుల స్థానే గ్రామ పాలన అధికారులు (జిపివో)లను నియమించనుంది. ఇందుకు సంబంధించి శనివారం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇటీవల వరకు విఆర్‌వోలుగా విఆర్‌ఏలుగా పనిచేసిన వారికి తొలి ప్రాధాన్యతనిస్తారు. ఆ తర్వాత నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపింది. బిఆర్‌ఎస్ ప్రభుత్వం విఆర్‌వో, విఏవోల వ్యవస్థను రద్దు చేసి వారందరిని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులుగా నియమించింది. రెవెన్యూ, విద్యా, వైద్యం, అటవీ, పంచాయతీరాజ్ శాఖల్లో గతంలో విఆర్‌వోలు, విఆర్‌ఏలుగా పనిచేసిన వారిని నియమించారు. ఇప్పుడు తిరిగి వీరి నుంచి తొలుత దరఖాస్తులను స్వీకరించనున్నారు. గ్రామ రెవెన్యూ వ్యవస్థ రద్దు కావడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. మొత్తం గ్రామ పంచాయతీ కార్యదర్శులే చూసుకోవాల్సి రావడంతో పరిపాలన పరమైన నిర్ణయాలలో తీవ్ర జాప్యం ఏర్పడింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ధరణి స్థానే భూ మాతను తీసుకు రానుంది. భూ వివరాలు గందర గోళ స్థితిలో ఉన్న నేపథ్యంలో తిరిగి గ్రామ రెవెన్యూ వ్యవస్థ గ్రామపాలన అధికారి పేరుతో తిరిగి పురుడు పోసుకుంటుంది.

# నైపుణ్యాలను పెంచేందుకు స్కిల్ హబ్

**-యువతకు శిక్షణతో పాటు ఉపాధి**
**-స్కిల్‌హబ్‌ను సందర్శించిన కలెక్టర్**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలోని యువత నైపుణ్యతను పెంచేందుకు స్కిల్‌హబ్ ఉపయోగపడుతుందని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం ఖమ్మం రేవతి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన స్కిల్‌హబ్‌ను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ , ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్టలతో కలిసి సందర్శించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కిల్‌హబ్‌లో అందించాల్సిన శిక్షణకు విద్యార్థిని, యువత ఎంపిక, మార్గదర్శకాలను నిర్దేశించడం కోసం కమిటీ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ తర్వాత ఆసక్తి చూపే పిల్లలకు ఆంగ్లంలో మాట్లాడటం, కోడింగ్‌లో బేసిక్స్ నేర్పించేందుకు వీలుగా స్కిల్‌హబ్‌లో కోడింగ్ ల్యాబ్, ఇంగ్లీష్ లెర్నింగ్ యాప్ లను ఏర్పాటు చేశామన్నారు. క్లాస్ ఫోర్ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికుల పిల్లలకు ఉచితంగా కోర్సులు శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థిపై ఆరు వేల నుంచి ఎనిమిది వేల వరకు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. కోర్సులలో శిక్షణ అందించడంతో పాటు సంబంధిత యువతకు ఉపాధి లభించేలా సహాయం అందిస్తామన్నారు. సమ్మర్ హాలీడేస్ సందర్బంగా



పిల్లలకు కూడా శిక్షణ అందించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. కోడింగ్, ట్యాలీ, పైథాన్, మైక్రోసాఫ్ట్, ఆంగ్ల భాష, కమ్యూనికేషన్ స్కిల్స్‌లలో శిక్షణ అందిస్తూ విద్యార్థులకు సర్టిఫికెషన్ అందే దిశగా కోర్సుల రూపకల్పన జరగాలన్నారు. స్కిల్‌హబ్‌లో మంచి నైపుణ్యం గల సిబ్బందిని నియమించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఈవో దీక్షా రైనా, కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ, అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్

**- మోడిఫైడ్ సైలెన్సర్ల తొలగింపు, జరిమానాల విధింపు**

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా బుల్లెట్, తదితర ద్విచక్రవాహనాలకు కంపెనీవారు అమర్చిన సెలెన్సర్లకు బదులు మోడిఫైడ్ చేసిన సెలన్సర్లు అమర్చిన వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి జరిమానాలు విధించారు. పోలీసు కమిషనర్ సునిల్‌దత్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్‌ల ఆదేశాల మేరకు శనివారం నగరంలోని ప్రధాన కూడళ్ల వాద్ద ట్రాఫిక్ సిఐ మోహన్‌బాబు ఆధ్వర్యంలో ఎస్ఐలు, సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కొందరు యువకులు వాహనాలకు కంపెనీలు ఇచ్చిన సైలెన్సర్లను మార్చి మోడిఫై చేసిన సైలెన్సర్లు అమర్చి ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాల్లో, జనసంచారం మధ్య ఒక్కసారిగా వింతవింత ధ్వనులు, శబ్దలతో స్థానికులు, పాదాచారులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని సిఐ తెలిపారు. అటువంటి వారిని గుర్తించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన బుల్లెటు వాహనాలను నిలిపి వాటిని తొలగించి కంపెనీలు ఇచ్చిన సైలెన్సర్‌లను వాహనచోదకులతోనే అమర్పించామన్నారు. నిత్యం ఈ డ్రైవ్ కొనసాగుతుందన్నారు. శనివారం చేపట్టిన డ్రైవ్‌లో ఇరవై వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్‌లు తొలగించి ఒక్కొక్క వాహనదారుడికి 1000 రూపాయలు జరిమాన విధించడం జరిగిందని సిఐ మెహన్‌బాబు తెలిపారు.

# పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పరిశీలన

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించేందుకు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును పోలీసు కమంషనర్ ఆదేశాల మేరకు అడిషనల్ డిసిపి లా అండ్ ఆడర్ ప్రసాదరావు శనివారం పరిశీలించారు. నగరంలోని 97 పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తును ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉన్నందున కేంద్రాల సమీపంలో ఉన్న ఇంటర్‌నెట్, జిరాక్స్, స్టేషనరీ దుకాణాలు తెరిచిఉంటే వాటిని పరీక్ష సమయంలో మూసివేయించాలని అక్కడి పోలీసు అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సిబ్బందికి సూచించారు. పరీక్ష సమయంలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, డిజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించకుండా పోలీసు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కేసులు నమోదు చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు.

# కట్టలేరు రైతుల పొలాలకు సాగునీరు అందించాలి

**ప్రజాపక్షం/మధిర :** మధిర నియోజకవర్గంలోని తొండలగోపారం రెవెన్యూ పరిధిలోని సాయిపురం గ్రామంలో పంట పొలాలకు కట్టలేరు నుండి సాగునీరు అందక ఎండిపోతున్నాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి రైతుల పొలాలకు సాగునీరు అందించి పంటలను కాపాడాలని బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు డిమాండ్ చేశారు. శనివారం పార్టీ నాయకులు, రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లంకసాగర్ నుండి కట్టలేరుకు నీరు వస్తాయని ఈ ప్రాంత రైతులు పంటను సాగు చేస్తున్న తరుణంలో కట్టలేరులో చుక్క నీరు లేకపోవడంతో కట్టలేరు నీటిపై ఆధారపడి పంటలు పండిస్తున్న రైతుల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. రైతు ప్రభుత్వంగా గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, డిప్యూటీ సిఎం



మల్లు భట్టివిక్రమార్క వెంటనే స్పందించి కట్టలేరు నుండి రైతుల పొలాలకు సాగునీరు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# మంచినీటికోసం ఖాళీ బిందెలతో మహిళల నిరసన

**ప్రజాపక్షం/మధిర :** మండల పరిధి ఆత్కూరు గ్రామంలోని కుంటబీడు కాలనీ మహిళలు మంచినీటిని అందించాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం రోడ్డెక్కి ఖాళీబిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మందా సైదులు మాట్లాడుతూ కుంటబీడు కాలనీకి చెందిన ప్రజలకు మంచినీరు రాక అల్లాడుతున్నారని, మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటు చేసి మంచినీరు అందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వేసవికాలం దృష్టిలో ఉంచుకుని ఎక్కువమంది కూలీలు నివసించే ఈ ప్రాంతంలో గ్రామపంచాయతీ నుండి నీరు అందించాలని, అవసరం ఉన్న చోట చేతి పంపులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అంకె శివయ్య, గ్రామస్తులు పల్లెపోగు జానకమ్మ, నాగయ్య, వెంకటరత్నం,



మీనుగు పద్మ, కుమ్మరపల్లి వెంకటకుమారి, ఇనపనూరి మేరి, పలిమల లక్ష్మీ , ఖమ్మంపాటి కమలమ్మ చాట్ల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గస్థాయిలో రంజాన్ తోఫా పంపిణీ

**ప్రజాపక్షం/మధిర :** మధిర నియోజకవర్గస్థాయిలో ముస్లిం సంఘం తెలంగాణ వారి ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్‌తోఫా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా



షేక్‌ముజాహిద్ తెలిపారు. శనివారం మధిరలోని జామియా మసీద్ నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మధిర నియోజవర్గంలోని ముదిగొండ, బోనకల్, ఎర్రుపాలెం, మధిర మండలాల్లో పండుగ సరుకులు (రంజాన్ తోఫా) పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఆయా మండలాల్లోని పేద ముస్లిం కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఆయా మండల్లాలోని ముస్లిం ఐక్య సంఘం మండల కమిటీ వారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు షేక్.హుస్సేన్‌సాహెబ్, షేక్.జాకీర్‌హుస్సేన్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**ప్రజాపక్షం/మధిర :** మధిర పట్టణంలోని సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఆన్‌బేబి మెడల్స్, ప్రశంసాపత్రాలను అందచేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన ఫలి



తాలు సాధించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రొవిన్షియల్ సుపీరియల్ సిస్టర్ లిల్లీకుట్టి, ఆర్‌సిఎం చర్చి ఫాదర్ శాంతికుమార్, స్కూల్ కరస్పాండెంట్ స్టిర్ మేరి థామస్, స్కూల్ అకాడమిక్ కో ఆర్డినేటర్ వెంకటనారాయణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఉపాధి హామీ పథకం కూలీల సంఖ్య ను మరింత పెంచాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యర్రయ్య సూచించారు. మండలం లోని పలు గ్రామాలలో ఉపాధి హామీ పథకం పనులను శనివారం పరిశీలించారు. కూలీల వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడారు... ప్రతీ పంచాయతీ లో ఉపాధి హామీ పథకం కూలీలకు సరిపడ పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కూలీలు పథకం ను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతీ పంచాయతీలలో నర్సరీలలో మొక్కల సంరక్షణ ను బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మొక్కల పెంపంకం పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతీ గ్రామంలో చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. వేసవి లో తాగునీటి ఇబ్బందులురాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోనాయిగూడెం సబ్ స్టేషన్ స్థల పరిశీలన

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని కోనాయిగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ స్థలం శనివారం రెవిన్యూ, విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించారు. స్థలం వెంట ఉన్న బాధిత రైతులు ఫిర్యాదులు చేయటంతో క్షేత్ర స్థాయిలో స్థలం ను పరిశీలించారు. రైతుల కు సంబంధించిన స్థల వివాదం పై రైతులతో మాట్లాడారు...రైతులకు నష్టం జరగకుండా విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం



చేపట్టే విధంగా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకున్నారు. అందుకు సంబంధించిన స్థలంలో అధికారుల సమక్షంలో హద్దులు ఏర్పాటు చేశారు. స్థల సమస్య పరిష్కారం జరిగినట్లుగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సంస్థ డీఈఈ చింతమళ్ల నాగేశ్వరరావు, తహశీల్దార్ జె.మానిక్యరావు, రాజేశ్వరపురం విద్యుత్ ఏఈ నారాయణరావు, సర్వేయర్ మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం నందు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను ఆల య ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఈఓ కొత్తూరు జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ నుండి ఏప్రిల్ 6వ తేదీ శ్రీరామ నవమి వరకు ఆలయంలో శ్రీస్వామివారికి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయాన్ని శనివారం పురస్కరించుకుని వేలసంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ విజయకుమారి, సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్, అర్చకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతిని వాడవాడనా నిర్వహించాలి



ప్రజాపక్షం/జూలూరుపాడు: భారతదేశ స్వా తంత్రం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్, రాజుగురు, సుఖ్ దేవ్ ను యువత స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారతదేశంలో జాతీయ వాదం అంటే దేశ సంపదను ఆదానికి అంబానికి అప్పజెప్పడమేనా మిస్టర్ మోడీ అని ఆయన ప్రశ్నించారు. భగత్ సింగ్ పోరాటాల స్ఫూర్తితో మతోన్మాద శక్తులను ఓడిద్దాం అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిన మోడీని గద్ద దింపుదామని నిరుద్యోగులకు, ఉద్యోగ అవకాశాలు లేకుండా మోసం చేసి దేశంలో ఉన్న యువతను చెడు వ్యసనాలకు బానిసలుగా చేస్తున్నారని అందుకే మోడీకో హఠావో.. దేశ్‌కో బచావో అని నాగుల్ మీరా అన్నారు.

## రేషన్ కార్డులను తక్షణమే మంజూరు చేయాలి



ప్రజాపక్షం/జూలూరుపాడు: రేషన్ కార్డులను తక్షణమే మంజూరు చేయాలని, లేని యెడల రాజీవ్ యువ వికాసంకు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తు తీసుకోవాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎస్‌కె. చాంద్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 15 నెలలు గడుస్తుందని, అయినప్పటికీ రేషన్ కార్డులు మంజూరు విషయంలో ఇప్పటికీ జాప్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి పసుపులేటి వంశీ, చింటు, కొండ హనుమంతరావు, బబ్లు, అభి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల పుల్లమ్మ మృతి పట్ల సిపిఐ సంతాపం



ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మండలం కొండాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల సర్వేశ్వరరావు మాతృమూర్తి ఆవుల పుల్లమ్మ మృతి చెందారు. ఆమె మరణ వార్త తెలియగానే సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, సీపీఐ నాయకులు నోముల రవి, మామిడిపల్లి శ్రీనివాసరావు తదితరులు హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ప్లే స్కూల్ లో యానిమల్ డే



ప్రజాపక్షం/మణుగూరు: పట్టణంలోని సుందరయ్య నగర్ లో బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్ లో యానిమల్ డే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పక్షులు, ఆవు, గుర్రం, మేక, గొర్రె, కుందేలు, చేపలు, కుక్క వంటి జంతువులు వాటి తీరు వాటితో మానవులు ప్రవర్తించాల్సిన విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ రాంబాబు, రమ, గ్రీష్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పిఓకి వినతి



ప్రజాపక్షం/సత్తుపల్లి: జేవిఆర్ ఓ సి నందు పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశానుసారం ఐఎన్‌టి యూసి ఫిట్ కార్యదర్శి రామారావు ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి క్రాంతి కుమార్ మాట్లాడుతూ జేవిఆర్ ఓసిలో డిప్టేషన్ పై డ్యూటీ చేస్తున్న కార్మికులకు స్పెషల్ ఇన్సెంటివ్ ఇవ్వాలని, ఐఈడి నామ్స్ ప్రకారం కార్మికులను ఏర్పాటు చేయాలని, క్లరికల్ స్టాఫ్ కొరతను అధిగమించాలన్నారు. క్లర్కులపై పని భారం బాగా పడుతుందని, కావున కొత్త వారిని నియమించాలని జేవిఆర్ ఓసి పిఓకి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పిఓ విషయాన్ని ఉన్నతాధికారులకు పంపించి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తా న్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి కాసర్ల సమ్మయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటేశ్వరరావు, పొట్టి కిరణ్, మురళి, రషీద్, రామ్ సింగ్, బాలకృష్ణ, సురేష్, కట్ల వెంకటేశ్వర్లు , ఐ రమేష్, ప్రసన్న, మహేష్, రామచందర్, ఐవి రెడ్డి, నరేందర్, శ్రీను, రాంప్రసాద్, ఖలీల్, కోటేశ్వరరావు, యూసుఫ్, కొండేటి, షడక్ బాబు, కార్యకర్తలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బాల అరిష్టాలను అధిగమిస్తున్నాం..

**- ఒకటి, రెండు రోజుల్లో అన్నిసర్వీసులు అందుబాటులోకి..**
**- మంత్రి పొంగులేటి, కలెక్టర్ సహకారంతో మరింత సేవలు**
**- విలేకరుల సమావేశంలో కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి**



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అవతరించిన తరుణంలో వచ్చిన బాల అరిష్టాలను అధిగమిస్తూ..ప్రజలకు దిబెస్ట్ సర్వీస్ అందించేందుకు కృషి చేస్తున్నట్లు కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని పెద్ద తండాలోని కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఇప్పటికే డెత్,బర్త్‌లకు సంబంధించిన సర్వీసులు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఒకటి రెండు రోజుల్లో ఇండ్లకు సంబంధించిన సమాచారం పోర్టల్‌లోకి వస్తుందన్నారు. దానికి అనుగుణంగా ఇండ్ల పర్మిషన్లు ఇవ్వడం ప్రారంభిస్తామన్నారు. మున్సిపాలిటీపరిధిలోని సిబ్బందికి శిక్షణ ఇచ్చుకుంటూ మున్సిపల్ పరిపాలన అందేలా డ్యూటీలు ఎలాట్ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న పంచాయతీ భవనాల వద్ద అధికారుల ఫోన్ నెంబర్లు తెలిసేలా ఫ్లెక్సీలను ఏర్పాటు చేపించనున్నట్లు తెలిపారు. ఎండకాలం నేపథ్యంలో ప్రధానంగా డ్రింకింగ్ వాటర్‌పై ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే శానిటేషన్, లైటింగ్‌పై కూడా దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీ పరిపాలనను పూర్తి స్థాయిలో అందించడంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సహకారంతో ముందుకుసాగుతాం అన్నారు. ఏదైనా బిజీలో ఉండి సంబంధిత అధికారులు స్పందించకపోయానా? పెద్దతండలోని తనను కలవచ్చునన్నారు. నూతన మున్సిపాలిటీ పూర్తి స్థాయిలో పరిపాలన అందించడంలో, ప్రజలు, రాజకీయపార్టీల నాయకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ,పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కే. శ్రీధర్‌రెడ్డి, మేనేజర్ ఎన్ మణి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**అధికారుల ఫోన్‌నెంబర్లు...**

ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి(9515685413), రెవిన్యూ, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కే. శ్రీధర్ రెడ్డి(7093923862), మేనేజర్ ఎన్ మణి(7893863638), టౌన్ ప్లానింగ్, పెన్షన్, వేకిల్‌మెయింటినెన్స్, ఎలక్ట్రికల్ సంతోష్(7901298214), అకౌంట్, గ్రీవెన్స్, ఆర్‌టిఐ అండ్ కోర్ట్ సతీష్ ( 9573604609), రెవిన్యూ, ట్రేడ్‌లైసెన్స్, ఆల్‌సర్టిఫికెట్స్ డి. రఘు (9866677028), శానిటేషన్, ఎలక్ట్రానిక్స్ పి. శ్రీనివాస్ (9000539657), వాటర్‌సరఫరా కే. మధు (99495488), ఇంజనీరింగ్, వనమహోత్సవం షేక్ యాకుబ్‌వలి (6303454471)

# ఎస్‌బిఐటిలో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై సదస్సు



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం కళాశాలలో నిర్వహించిన సదస్సులో ఖమ్మం ఏసిపి ఎన్. వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యువత మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి, విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి సాధనంగా ఉండే మొబైల్‌ను భవిష్యత్తుకు ఉపయోగించుకోకుండా ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల ద్వారా పలు వ్యసనాలకు లోనవుతున్నారని ఆయన తెలిపారు. విద్యార్థులు కష్టపడి తమ విలువైన సమయాన్ని చదువుల కోసం వెచ్చించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలన్నారు. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ఇటీవల కాలంలో యువత తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల వ్యసనాలకు లోనై ఆర్థిక నష్టాలతో మానసిక ఒత్తిడికి గురై తమ విలువైన జీవితాన్ని నష్టపర్చుకుంటున్నారన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు ఆకర్షణకు గురికాకుండా విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కరస్పాండెంట్ ధాత్రి మాట్లాడుతూ బెట్టింగ్ యాప్‌లు ఆకర్షణీయంగా కనిపించినా దాని వెనక ఉన్న నష్టాన్ని దాని ప్రభావం ఎంత తీవ్రమైందో గుర్తించాలన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి భవిష్యత్తును సంరక్షించుకోవాలని ఆమె తెలిపారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ విద్యార్థులతో బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు దూరంగా ఉండి తోటి స్నేహితులకు అవగాహన కల్పిస్తూ సమాజశ్రేయస్సు, దేశ భవిష్యత్తుకు తోడ్పాడతామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏసిపి వెంకటేష్‌కు కళాశాల సిబ్బంది మెమోంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎస్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



ప్రజాపక్షం/కారేపల్లి: మండల పరిధిలోని మంగలి తండా గ్రామ పంచాయితీలో సమస్యలను పరిష్కరించాలని కారేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్‌ను వినతి పత్రం అందించారు. శనివారం న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వీరన్న మాట్లాడుతూ అంతర్గత రోడ్లు నిర్మించాలని, మాదారం మైనింగ్ నీటిని మంగలి తండా చెరువుకు నీరు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో మంగలి తండా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు పిల్లల మర్రి స్వర్ణ వీరన్న తదితరులు ఉన్నారు.

# మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



ప్రజాపక్షం/ మధిర : రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు పంటను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవటంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మధిర మండలంలోని కల్లాల్లో ఉన్న మొక్కజొన్నను బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల భయంతో కేంద్రం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువకే తమ పంటను దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్నకు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేసే విధంగా చూడాలని మార్క్‌ఫెడ్ మేనేజర్ సునీతను ఫోన్ ద్వారా కోరారు. ఖమ్మంజిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా రైతులను పట్టించుకునే నాధుడే లేరన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఆలసత్వం కారణంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ సంతోష్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు ఉపేందర్‌గౌడ్, మధిర మండల నాయకులు పాపట్ల రమేష్, సూరోజు కనకాచారి, రైతులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహితంగా జిల్లా కలెక్టరేట్

**-వచ్చే వారం నుంచి గర్ల్‌ప్రైడ్ పర్యటనలు**
**-అధికారులతో కలెక్టర్ సమీక్ష**




ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : రానున్న రెండు వారాల్లో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి , శిక్షణ కలెక్టర్ మృణాల్ శ్రేష్టలతో కలిసి పరిపాలనకు సంబంధించి వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే వారం నుంచి గర్ల్ ప్రైడ్ పర్యటనలు ప్రారంభం కావాలన్నారు. ఖమ్మంజిల్లాలో ఆడపిల్లలు పుట్టిన ఇండ్లకు జిల్లా అధికారులు వెళ్తారని, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్ బాక్స్, జిల్లా యంత్రాంగం తరుపున చిన్న సందేశం అందించి రావాలన్నారు. ఆడపిల్లలు పుట్టిన ఇండ్లకు జిల్లా అధికారులు వెళ్లేందుకు వీలుగా షెడ్యూల్ జిల్లా సంక్షేమ అధికారి తయారు చేసి ప్రతి జిల్లా అధికారికి చేరవేయాలని కలెక్టర్ సూచించారు. అమ్మాయిలు ఇంట్లో పుట్టడం అదృష్టమనే భావన ప్రజల్లో వెళ్లేలా ఈ కార్యక్రమం జరగాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం సంబంధించి జిల్లా అధికారులు ప్రభుత్వ పాఠశాలలను రెగ్యులర్‌గా సందర్శిస్తున్నారని కలెక్టర్ అభినందించారు. భోజన నాణ్యతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, క్షేత్ర స్థాయి పరిస్థితులపై అధికారుల ఫీడ్‌బ్యాక్ తీసుకునేందుకు త్వరలోనే సమావేశం నిర్వహిస్తామన్నారు. పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ప్రతి రోజు సాయంత్రం జిల్లా అధికారులు విద్యార్థుల ఇంటికి వెళ్లి విద్యార్థి పరీక్షల సన్నద్దతను గమనించాలని వారి తల్లిదండ్రులతో ఇంటరాక్ట్ అవుతూ విద్యార్థికి నాణ్యమైన ఆహారం అందించడం, ఒత్తిడి లేకుండా ఉండటం వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ఖమ్మం సమీకృత కలెక్టరేట్‌ను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని క్యాంటీన్‌లో కూడా ప్లాస్టిక్ కాకుండా స్టీల్ వస్తువులు మాత్రమే వాడాలన్నారు.ప్రభుత్వ సమావేశాల్లో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లను నిషేధించాలని కలెక్టర్ తెలిపారు. మండలాల్లో తహసీల్దార్, ఎంపిడివో కార్యాలయాల్లో కూడా ప్లాస్టిక్ నివారణకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. రాబోయే రెండు వారాల్లో ప్రభుత్వ సిబ్బందికి రెండోసారి హెల్త్ చెకప్ ఉంటుందన్నారు. క్రచ్ సెంటర్‌లో వేసవి దృష్ట్యా ఏసి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఖమ్మం ఆసుపత్రి ఎదురుగా వాల్ ఆఫ్ కైండ్‌నెస్ ఏర్పాటు చేశామని జిల్లా అధికారులు కూడా పరిశీలించి దీనిపై స్టాఫ్‌కు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పిసిఈవో దీక్షారైనా, డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సదరం క్యాంపులో వసతుల కల్పన

**-నిర్ధారణ పరీక్షల తర్వాత యుడిఐడి కార్డు**
**-సదరం క్యాంపు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్**



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : సదరం క్యాంపు నిర్వహణ సమయంలో దివ్యాంగులకు అవసరమైన వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సదరం క్యాంపుల కోసం జిల్లా ప్రధాన ఆసుపత్రి వద్ద చేయాల్సిన ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట లతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు అందించే యుడిఐడి కార్డులు మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగపడతాయని తెలిపారు.నూతనంగా యుడిఐడి కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు ఆసుపత్రిలో నిర్ధారణ పరీక్ష కోసం సదరం స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలన్నారు. దివ్యాంగులు నిర్ధారణ పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పుడు వారికి అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో వికలాంగత్వం నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు సమయంలో దివ్యాంగులకు రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ కోసం ఏర్పాటు, త్రాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంప్ వంటి వసతులు కల్పించాలన్నారు. నిర్ధారణ పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుని యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో వివరాలను, దివ్యాంగులకు సంబంధించిన ఇతర వివరాలు సంపూర్ణంగా యుడిఐడి పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్‌రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, వైద్యశాఖ ఈఈ ఉమామహేశ్వరరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, రాంబాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సెక్యూరిటీ ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణ తరగతులు



ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : వారం రోజులపాటు జరిగిన యస్ పిసి సెక్యూరిటీ సిబ్బంది 35 వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమము శనివారం యస్పి.సి. ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జె.వేణుమాధవ్, ఎస్వో టూ జి.యం.సెక్యూరిటీ మాట్లాడుతూ, ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్ పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే బోధించడం జరిగినదని తెలిపారు. అన్ని గనులు, డిపార్టుమెంట్ల వద్ద సెక్యూరిటీ సిబ్బంది ఉంటారని, ఎవరైనా ఉద్యోగులు ప్రమాదానికి గురైనపుడు కాని, ఆకస్మిక వ్యాధులకు గురైనపుడు కాని, అతన్ని ఆసుపత్రికి తరలించేలోపు అతనికి ప్రథమ చికిత్సను అందించి అతని ప్రాణాలు కాపాడవచ్చునని, ఎండా కాలంలో అగ్ని ప్రమాదాలు సంభవించడానికి ఎక్కువ అవకాశం ఉన్నందున ఎక్కడైనా అగ్ని ప్రమాదము సంభవించినపుడు ఇక్కడ నేర్చుకున్న శిక్షణ ద్వారా దాన్ని సమర్ధవంతంగా ఎదుర్కొని, వాటిని ఆర్పివేయాలని, ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాల ద్వారా సేవ చేస్తూ, మరియు యస్ పిసి విభాగము ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా విధులు నిర్వర్తించాలని, సమాజములో ఎవరికైనా ప్రథమ చికిత్స అవసరమైనపుడు వారికి కూడా సేవలనందించి సమాజములో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. సెక్యూరిటీ సిబ్బంది అందరూ ప్రతి రోజు శారీరక వ్యాయామం చేస్తూ, మంచి ఆహారపు అలవాట్లు కలిగి, దుర్వ్యసనాలకు దూరంగా ఉంటూ అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని కోరారు. శిక్షణా కాలంలో నేర్చుకున్న దాని ద్వారా మన నడవడిక, విధులు నిర్వర్తించు విధానంలో మంచి మార్పు కనబడినపుడే ఆ శిక్షణ సఫలీకృతమవుతుందని కావున, ఈ శిక్షణ ద్వారా మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు పరిరక్షించాలని, సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాటుపడాలని ఆదేశించారు. అనంతరం ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక కాబడిన సి. రామకృష్ణ, యం. యాదయ్య లకు బహుమతులను అందజేశారు. 35వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా సిబ్బంది నిత్యావసరాలను జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు అందజేశారు.

## ఉపాధి పనులకు అంతా హాజరుకండి : కలెక్టర్



ప్రజాపక్షం/భద్రాచలం : ఉపాధి పథకం క్రింద చేపడుతున్న పనులకు అంతా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నాయని, పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేసేందుకు పెద్దఎత్తున కూలీలు కావాల్సి ఉందన్నారు. నేటి నుండి వారం రోజుల పాటు వేగవంతంగా పనులు పూర్తిచేయాల్సి ఉందని చెప్పారు. ఈ అవకాశాన్ని అంద రూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అధికారులం తా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని వారివారి భూముల్లో ఫామ్‌పాండ్ నిర్మాణాలు చేపట్టాలని సూచంచారు. బోరు ద్వారా వ్యవసాయం చేసే ప్రతీ రైతు వ్యవసాయ భూముల్లో ఖచ్చితంగా నీటి గుంటల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## అడిషనల్ మేనేజర్ గౌతమ్ సేవలు అభినందనీయం

ప్రజాపక్షం/సత్తుపల్లి: జేవిఆర్ ఓసి అభివృద్ధికి గత ఎనిమిది ఏళ్ళుగా సేవలందించిన అడిషనల్ మేనేజర్ గౌతమ్ రాజేష్ రెడ్డి సేవలు అభినందనీయమని కొనియాడారు ఏఐటీయూసి నాయకులు. శనివారం బదిలీపై బెల్లంపల్లి డివిజన్ కైరిగూడకు వెళుతున్న అడిషనల్ మేనేజర్ గౌతమ్ రాజేష్ రెడ్డిని ఏఐటీయూసీ సింగరేణి కాలర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ విధి నిర్వహణలో కార్మికులతో మమేకమై, అందరితో కలుపుగోలుగా ఉంటూ అధికోత్పత్తికి ఎంతగానో కృషి చేశారని, గౌతం రాజేష్ రెడ్డి బదిలీపై వెళ్ళడం చాలా బాధాకరమైన విషయమని ఏఐటీయూసీ నాయకులన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దారా భీమయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్యప్రకాశరావు, ఫిట్ కార్యదర్శి జి. నరసింహారావు, వి. వీరభద్రు, బి. శ్రీనివాసరావు, సుధాకర్, నరేందర్, ఉపేంద్ర చారి, విజయ భాస్కర్, మురళీధర్ రెడ్డి, రాంబాబు, లింగయ్య, జహంగీర్, అఫ్జల్, భాస్కర్ లాల్, తిరుపతి, శ్రీధర్ మరియు పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## టీకా నిల్వ కేంద్రం తనిఖీ



ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : మండల పరిధిలోని బనిగండ్లపాడు దవఖానాలోని టీకా నిల్వ కేంద్రాన్ని జిల్లా వాక్సిన్ మేనేజర్ సిహెచ్. వెంకటరమణ శనివారం తనిఖీ చేశారు. టీకాల ఉష్ణోగ్రత, వివిఎం స్థితి, ఓపెన్‌వైల్ పాలసీ, రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. సిబ్బంది నూరుశాతం టీకా లక్ష్యం సాధించాలని, ప్రతి టీకాను ఆన్‌లైన్ నమోదు చేయాలని, ఈవిఐఎన్‌యుడబ్ల్యుఐఎన్ నూరుశాతం పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్, సిహెచ్‌ఓ కాంతమ్మ,నర్సింగ్ ఆఫీసర్ రోజా, నూర్జహన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి




ప్రజాపక్షం/జూలూరుపాడు: ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు కనీస వేతనాల జీవోలను గెజిట్ చేయాలని శనివారం హైదరాబాద్‌లో ఇందిరా పార్క్ వద్ద జరిగే కార్మిక సంఘాల జేఏసీ ధర్నా కు వెళ్లకుండా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రాయల సిద్దులను ముందస్తుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని, కార్మిక సంఘ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలని టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎదులాపురం గోపాలరావు, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రాయల సిద్దులు శనివారం ఒక సంయుక్త ప్రకటంలో ఖండించారు. ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు కనీస వేతనాల జీవోలను గెజిట్ ముద్రించాలని, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 22న హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు కార్మిక నాయకుల వెళ్ళకుండా అడ్డుకోవడం దుర్మార్గకరమని అన్నారు. ప్రజాపాలన పేరుతో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యక హక్కులను హరించి వేయటం సరైంది కాదన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రహించి తక్షణమే ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు జీవోలను గెజిట్ చేయాలని డిమాండ్ చేశారు.

## రైతులను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



ప్రజాపక్షం/కరకగూడెం: రిటర్న్ సీడ్స్ పేరుతో రైతులను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఎస్పీ మండల అధ్యక్షులు చందా రామకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరకగూడెం మండలము రిటర్న్ సీడ్స్ పేరుతో అమాయక గిరిజన రైతులు మోసపోతున్నారని, అమాయక గిరిజనులను ఆసరాగా చేసుకుని, అధిక దిగుబడి,పంట నష్టం వాటిల్లితే ఇన్సూరెన్స్ ఆశ చూపి దళారులు, కంపెనీల పేరు నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేస్తున్నారన్నారు. అటువంటి రిటర్న్ సీడ్స్ కంపెనీ దళారులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. మధ్యవర్తుల (దళారులు) మధ్య నష్టపోయిన కూలీలు, రైతులకు నష్ట పరిహారం కల్పించాలి, లేని పక్షంలో జిల్లా కలెక్టరు కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# భారీగా గంజాయి పట్టివేత



**-ఇద్దరు అరెస్ట్.. పరారీలో ఏడుగురు**
**వివరాలు వెల్లడించిన పాల్వంచ డిఎస్‌పి సతీష్‌కుమార్**

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు మండల శివారులోని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద వాహన తనిఖీల్లో 121 కిలోల గంజాయి పట్టుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఈవిషయంపై బూర్గంపాడు పోలీస్ స్టేషన్ నందు పాల్వంచ డిఎస్‌ఐ విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలను వెల్లడించారు. శనివారం ఉదయం 11:30గంటల సమయంలో బూర్గంపాడు ఎస్‌ఐ ఈ రాజేష్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా సమ్మక్కసారలమ్మ గద్దెల వద్ద అనుమానస్పందంగా టీఎస్ 08 జేక్యూ 2960 గల కారు కనిపించడంతో తనిఖీ చేయడం జరిగిందని, ఆ కారులో గంజాయితో సారపాకకు చెందిన కారు డ్రైవర్ వాంకుడోత్ సాయికుమార్, ఏపీలోని వైఎస్సార్ జిల్లా కూనవరం మండలంలోని పొలిపాక గ్రామానికి చెందిన వంశీలు పట్టుబడినట్లు తెలిపారు. వారిని పట్టుకుని విచారించగా పాత గంజాయి కేసులో ఉన్న ఎస్‌కే మున్వర్, రమేష్, కత్వాల సురేష్, జగదీష్, స్వరూప్, వాంకుడోత్ సురేలతో కలిసి గంజాయి వ్యాపారం చేయాలని భావించి సాయికుమార్ బాబాయి వాంకుడోత్ సురేష్ తో గంజాయిని ఇల్లెందు క్రాస్ రోడ్ వద్ద ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నాట్లు పేర్కొన్నారు. వీరు అందరు కలిసి భద్రాచలంలో అద్దె కారును తీసుకొని పోలిపాక వెళ్లి అక్కడ గంజాయిని పడవ ద్వారా స్వరూప్, పెదముత్యం వంశీల సహాయంతో పడవ నడిపూ ఎల్లాజితో ఒప్పందం కుదుర్చుకుని అక్కడి నుండి ముద్దాయిలు మోటుకు వెళ్లి కలిమెలకు చెందిన చెందిన భీమ అనే వ్యక్తి వద్ద 55 ప్యాకెట్ల 121.140 కిలోల గంజాయిని కొనడం జరిగిందన్నారు. ఆ గంజాయిని కారులో పోలిపాక కు తీసుకొచ్చి అక్కడ సాయి కుమార్ వాళ్లను దించి కారులో వింజరం వచ్చి ఉండగా, మిలిగిన వాళ్ళు పడవలో ఎల్లాజి సహాయంతో గోదావరి దాటి వచ్చి అట్టి గంజాయిని కారులో పెట్టుకొని సాయికుమార్, వంశీలు వస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ గంజాయి విలువల 60,57,000లుగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో పాల్వంచ సిఐ కే సతీష్‌కుమార్, సీసీఎస్ ఎస్‌ఐలు ప్రవీణ్‌కుమార్, రామారావు, ట్రైనీ ఎస్‌ఐ దేవ్ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** వివిధ చట్టాల పట్ల విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఛైర్మన్ వి శివనాయక్ అన్నారు. శనివారం అంజనాపురంలోని స్థానిక మండల పరిషత్ హైస్కూల్ నందు మండల్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ వారి ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు, మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టాల తెలుసుకొని బాధ్యత కలిగిన పౌరులుగా ఉండాలని తెలిపారు. ఉచిత న్యాయ సహాయం అందించడమే లీడల్ సర్వీసెస్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. అనంతరం జరిగిన మెడికల్ క్యాంప్‌లో మోరంపల్లిబంజర్ ప్రభుత్వ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొని రోగులకు పరీక్షించి మెజీస్ట్రేట్ శివ నాయక్‌తో మందులు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఐ ఈ రాజేష్‌కుమార్, అడిషనల్ డిఎంహెచ్‌వో చైతన్య, భద్రాచలం బార్ అసోసియేషన్ న్యాయవాదులు ముత్యాల కిషోర్, పామరాజు తిరుమలరావు, భజన సతీష్, భాషం శారద, సంధ్య, సాధనపల్లి సతీష్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది ఉబ్బల రమేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీ బహిరంగ ప్రజావేదిక



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై విచారించారు. ఉపాధి హామీ పనులలో గుర్తించిన తప్పులను బహిరంగ వేదికగా వివరించారు. గ్రామ పంచాయితీల వారీగా బహిరంగ విచారణలో గ్రామసభ తీర్మానాలు లేకుండానే పలు గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేసినట్టు నిర్ధారించారు. మస్టర్ల నిర్వహణలో దిద్దుబాట్లు ఉండటం ఎఫ్‌ఏలు, టీఏల సంతకాలు పలు మస్టర్లపై లేకపోవడాన్ని ఆడిట్ బృందాలు గుర్తించి, ఆధారాలను బయటపెట్టారు. కొన్ని చోట్ల పనులు చేసిన కూలీలకు వేతనాలు అందకపోవడం, కొన్ని చోట్ల పనులకు రానివారికి కూడా మస్టర్ వేయడం జరిగిందని సోషల్ ఆడిట్ బృందాలు తమ నివేదికలలో వెల్లడించాయి. ఉపాధి హామీ పనులకు సంబంధించిన విధులు నిర్వహణలో ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లు ఆలసత్వం వహించినట్లుగా ఆడిట్ బృందలు తమ నివేదికలో వివరింరు. ఉపాధి హామీ పనుల నిర్వహణలో జరిగిన తప్పోప్పులపై అడిషనల్ డిఆర్‌డిఓ రవికుమార్, డిస్ట్రిక్ విజిలెన్స్ ఆఫీసర్ రమణ, అంబుడ్స్‌మెన్ నాగప్రకాశ్‌లు విచారణ చేశారు. విచారణ నివేదికల ఆధారంగా కొంత మంది వద్ద నుండి సొమ్ము రికవరీ చేసేందుకు నోటీసులు అందిస్తున్నట్లు తెలిపారు. మరి కొందరిపై తదుపరి చర్యల నిమిత్తం జిల్లా అధికారులకు నివేదిక సమర్పిస్తున్నట్లు వివరించారు. ఈ ప్రజావేదికలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో జములారెడ్డి, ఆడిషనల్ విజిలెన్స్ అధికారి అనూష, ఎస్‌ఆర్‌పి నాగరాజు, అనిల్, ఏపివో విజయలక్ష్మి, టీఏలు, ఎఫ్‌ఏలు, ఆడిట్ బృందాల సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ నాయకుడు మృతి



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని సిద్దిక్‌నగర్ లో సిపిఎం పార్టీ సీనియర్ నాయ కులు గోపవరం సొసైటి ఉపాధ్యక్షుడు రైతు సంఘం మండల కమిటి సభ్యులు శాగం కృష్ణారెడ్డి (63) గుండెపోటుతో శనివారం మృతిచెందా డు. మృతదేహంపై సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతు అణగారిన వర్గాలు, పేద, మధ్య తరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషిచేశాడని కొనియాడారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. నివాళులర్పించిన వారిలో ఆయన వెంట సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, జిల్లా కమిటి సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, దొడ్డపునేని కృష్ణార్జున్‌రావు, బోయినపల్లి శ్రీనివాసరావు, మండల కమిటిసభ్యులు యరమాల మాధవరెడ్డి, షేక్ అబ్జల్, మిద్దె రామారావు,కోటయ్య, చింతనిప్పు చలపతిరావు, సంక్రాంతి నర్సయ్య, తాటిపల్లి వీరభద్రం, కట్టా రాంబాబు, రాజశేఖర్‌రెడ్డి, ప్రబుఖ న్యాయవాది మందడపు శ్రీనివాసరావు, కంగ్రేస్ నాయకులు చాదరాసిపల్లి కృష్ణారావు, షేక్ జానిమియా, మందడపు వెంకటేశ్వర్లు, కార్గిక్ విద్యాలయం కరస్పాండెంట్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 28న జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/భద్రాచలం :** నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, ఇందు కోసం ఈనెల 28న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాకు పెద్ద ఎత్తునహాజరై జయ ప్రథం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వేర్పుల మల్లిఖార్జున్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం చర్ల సిపిఐ కార్యాలయంలో గంజి మాల్యాద్రి అధక్షతన జరిగిన మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ బోర్డు పథకాల లబ్దిదారులకు థంబ్ సిస్టం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వివాహ కానుక, ప్రసూతి సహాయం రూ.1 లక్ష పెంచాలని, సహజ మరణానికి ఇన్సూరెన్సు రూ.10 లక్షలు పెంచాలని, సంక్షేమ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమం కోసమే వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఈనెల 28న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించతలపెట్టిన మహాధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రథం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు అనీల్, రమణ, మహేష్, రవి, నాగేశ్వరరావు, తిరుపతి, సత్యనారాయణ, రాంబాబు, రాజు, రాజు పాల్గొన్నారు.

## ఆక్రమణ తొలగింపు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటిపరిధిలోని బైపాస్‌రోడ్డులో ఈనెల 16వ తేదీన ఓ ఫ్లాట్ ఆక్రమణకు యత్నించిన ఆక్రమణ దారులే స్వయంగ తమ చేతులతో ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను శనివారం తొలగించారు. రెవిన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం...ఏదులాపురం గ్రామానికి చెందిన ఏపూరి రామయ్యకు సర్వే నెంబర్ 217లో ఎకరం మూడు గుంటల భూమి ఉంది. అందులో మూడు గుంటల ఆర్‌అండ్‌బి రోడ్డుకు పోగా..ఆ భూమికి ప్రభుత్వం నుంచి పరహారం అందింది. ఇక మిగిలిన ఎకరం భూమిని భీముడు అనే వ్యక్తికి 2010లోనే అమ్ముకున్నాడు. అతని వారసుడు శ్రీహరి, ఇతని కుమారుడు ఏపూరి శివ అలియాస్ ప్రతాప్‌తో పాటు భుజంగరావు సర్వేనెంబర్ 215లోని ఓ ఫ్లాట్‌లో తమ భూమి ఉందంటూ ఫెన్సింగ్ వేసి ఆక్రమణకు యత్నించారు. దీనిపై స్థల యజమాని మెట్టు అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు పైవారితో పాటు సహకరించిన మరికొంత మందిపై కేసులు నమోదు చేశారు. పోలీస్‌ల ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులు సర్వే చేయగా.. సదరు ఆక్రమిత దారులు రెవిన్యూ అధికారులను ఏమార్చి ఆర్‌అండ్‌బికి పోయిన మూడు గుంటలకు కన్వర్షన్‌ను పొందినట్లు తెలిసింది. సంబంధిత భూమి ధరణిలో రావడంతోనే ఈ అడ్డగోలు వ్యవహారాన్ని పాల్పడ్డట్టు గుర్తించారు. రెవిన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే చేయగా..వారికి భూమి లేదని తేలడంతో తప్పుడు పద్దతిలో పొందిన కన్వర్షన్ రద్దు చేసి, రికార్డుల్లో వస్తున్న భూమిని తొలగించి ఆర్‌అండ్‌బిగా రికార్డుల్లో నమోదు చేసినట్లు ఆర్‌ఐ ప్రసాద్ తెలిపారు. ఈ నేపథ్యంలో రెవిన్యూ అధికారులే అక్రమంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన ఆక్రమణదారులతోనే తొలగించారు. ఇదిలా ఉండగా..బిఆర్‌ఎస్ నుంచి అధికారపార్టీలోకి వచ్చిన కొందరు సోకాల్డ్ నాయకులు ఆక్రమితదారులకు అండగా ఉండి అడ్డగోలు వ్యవహారం నిజం అన్నట్టుగా అధికారులపైనే ఆరోపణలకు తెరలేపారు. పోలీస్, రెవిన్యూ అధికారుల పరిశీలనతో అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి.

# రామభక్తులకు స్వచ్ఛంధ సంస్థలు సహకరించాలి



**ప్రజాపక్షం/భద్రాచలం :** శ్రీరామ నవమి, పట్టాభిషేక మహోత్సవాలకు తరలివచ్చే రామభక్తులకు స్వచ్ఛంద సేవలు సహకరించాలని ఆర్‌డిఓ దామోదర్ రావు అన్నారు. శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్లో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు ముదురుతున్నందున భక్తులు ఎండవేడిమిని సైతం లెక్కచేయకుండా స్వామివారి కళ్యాణాన్ని తలకించడానికి తప్పకుండా కుటుంబ సమేతంగా వస్తారని, ఇందు కోసం ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు స్వచమైన మంచినీటిని, మజ్జిక ప్యాకెట్లు సరఫరా చేస్తున్నారని, స్వచ్ఛంద సంస్థలు కూడా అధికారులకు సహకరించి మంచినీటి ప్యాకెట్లు, మజ్జిక ప్యాకెట్లు అందించాలన్నారు. కళ్యాణం తలికించే సమయంలో తప్పనిసరిగా సెక్టార్లలో మంచినీరు, మజ్జిక సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ప్రతీ సెక్టార్‌లో విధులు నిర్వహించేందుకు గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు శ్రీనివాస్, విజయలక్ష్మి, దామోదర్ రావు, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

-పారిశుధ్యం అస్తవ్యస్తం కథనానికి స్పందించిన ఎమ్మెల్యే





ప్రజాపక్షం/ఖమ్మం : పారిశుధ్య పనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహిం చేదిలేదంటు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్‌నాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజాపక్షం దినపత్రికలో పారిశుధ్యం అస్తవ్యస్తం అనే కథనానికి స్పందించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మున్సిపాలిటి పరిది లోని అన్ని వార్డుల్లో పారిశుధ్య పనులు సక్రమంగా జరగాలని అన్నారు. నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని ఆయన ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదే శాలతో అధికారులు పలు ప్రాంతాల్లో పారిశుద్యాన్ని తొలగించారు. గత కొన్ని రోజులుగా వైరా మున్సిపాలిటీలో అస్తవ్యస్తంగా పారిశుధ్య పనులు కొనసాగుతున్నాయి. ఇదే విషయాన్ని ప్రజలనుంచి వివరాలు సేకరించిన ప్రజాపక్షం ప్రచురించింది. త్వరలోనే వైరా మున్సిపాలిటీలో అధికారులతో ఎమ్మెల్యే పారిశుధ్య పనులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించ నున్నారు. మున్సిపాలిటీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండటే ఇందిరమ్మ ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. ప్రజలకు మంచి పాలన అందించాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు కొనసాగు తుందని అధికారులు ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తెలిపారు.



## పారిశుద్ధ్యం అస్తవ్యస్తం..!

-అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి శానిటేషన్ బాధ్యతలు
-మెయిన్ రోడ్డుకే పరిమితం అవుతున్న పారిశుద్ధ్యం
-కంపు కొడుతున్న డ్రైనేజీలు

ప్రజాపక్షం/ఖమ్మం : వైరా మున్సిపాలిటీ పారిశుద్ధ్యం పడకేస్తుంది. కేవలం పారిశుద్ధ్య పనులు మెయిన్ రోడ్లకే పరిమితం అవుతున్నాయి. తప్ప వార్డుల్లో మాత్రం పారి శుద్ధ్యం పడకేసింది. పలు ప్రాంతాల్లో డ్రైనేజీల నుంచి దుర్వాసన వస్తూ ఉంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు పారిశుద్ధ్య పనులు పరిష్కరించ డంలో అధికారులు నిర్లక్ష్యం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం పారిశుద్ధ్య పనులు ఖమ్మం రోడ్డు ఉన్నాయి. ఆ డ్రైన్‌లు శుభ్రపరచకపోవడం వలన నీరు నిల్వ ఉండి దుర్వాసన వస్తున్నాయి. దీంతో చుట్టుప్రక్కల గృహాల నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. 12వ వార్డులో మిట్టపల్లి శివ రెస్ దుకాణం సమీ

# 10,954 జిపివో పోస్టులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

-పూర్వ విఆర్‌వోల కుటుంబాల్లో హర్షం
-ముఖ్యమంత్రి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన గరికె



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ జీవో నెం.41 ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10,954 గ్రామ పాలన ఆఫీసర్ పోస్టులను మంజూరు చేస్తూ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం రెవెన్యూ వ్యవస్థలో సరికొత్త అధ్యయనానికి నాంది పలికిందని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు శనివారం తెలిపారు. రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పాలన అధికారిని నియ మించడం రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి రుజువు చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జీవో నెం. 41తో విఆర్‌వోలు చిన్నభిన్నమై చెట్టుకొకరు పుట్టకొకరు విసిరివేయబ డ్డారన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ గ్రామ పాలన అధికారుల పోస్టులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. ఇందుకు కృషి చేసిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ సిసి ఎల్‌ఏ నవీన్‌మిట్టల్, రెవెన్యూ ఉద్యోగుల జేఏసి ఛైర్మన్ లచ్చిరెడ్డికి గరికె ఉపేంద్రరావు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# ఉపాధి కూలీలకు కూలి బీమా ఏర్పాటు చేయాలి



ప్రజాపక్షం/జూలూరుపాడుః ఉపాధి కూలీలకు రైతు బీమా తరహాలో కూలి బీమా ఏర్పాటు చేయాలని, వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 12000/లు తక్షణమే అందజేయా లని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికెఎంఎస్) రాష్ట్ర నాయకులు జాటోత్ కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం లక్ష్మీ దేవి పల్లి మండల పరిధిలోని అశోక్ నగర్, శ్రీనగర్, లోతు వాగు, మాదిగ పోళ్ళు, మోకాళ్ళ గుంపు, అని శెట్టిపల్లి గ్రామాల్లో ఉపాధి పని ప్రదేశాలను సందర్శించి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రెక్కాడితే డొక్కాడని వ్యవసాయ కార్మి కులు పని దొరక్క ఉపాధి పని చేసుకుంటున్న పరిస్థితి కొనసాగుతుం దని, ఈ పరిస్థితులలో పనిచేస్తున్న ప్రదేశాల్లో ప్రమాదాలకు గురవు తున్న స్థితి ఉందని, కొన్ని ప్రాంతాల్లో ఉపాధి కూలీలు మరణించి కుటుంబాలు దిక్కులేని దయనీయమైన స్థితికి నెట్టబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ పరిస్థితులలో రైతుల కుటుంబాలకు భరో సా కల్పించేందుకు రైతుబీమాను ఏర్పాటు చేసిన తరహాలోనే, ఉపాధి కూలీల కుటుంబాలకు జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి కూలి బీమాని ప్రభుత్వం ఏర్పాటు చేసి, ఐదు లక్షల రూపాయల బీమా ను ఉపా ధి కూలీలకు వర్తింపజేయాలని ఆయ న డి మాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 12000లు ఆర్థి క సహాయం తక్షణమే అందజేయాలని, అదే విధంగా ప్రభుత్వం ప్రకటి స్తున్న సంక్షేమ పథకాలను ఉపాధి కూలీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కో రారు. ఉపాధి కూలీలకు గుర్తింపు కార్డు ఇవ్వాలని, ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, జాటోత్ కృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అర్హులైన ఉపాధి కూలీలకు రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేని ఉపాధి కూలీలకు ప్రభుత్వం స్థలం కేటాయిం చి డబల్ బెడ్ రూమ్ లు నిర్మించివ్వాలని, వారం వారం ఉపాధి కూలీ లకు పే స్లిప్పులను అందజేసి, వేతనం అందజేయాలని కృష్ణ కోరా రు. కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం రాజశేఖర్, ఎల్ల మ్మ, సీతమ్మ, సుశీల, వరలక్ష్మి , వెంకయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

ప్రజాపక్షం/భద్రాచలం : భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువతు అన్యాయాలకు అక్రమాలకు వ్యతిరేకంగా ఉధ్యమించాలని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాడి పృథ్వీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సాయి డిగ్రీ కాలేజీలో భగత్ సింగ్ వర్థంతిని పురస్కరించుకుని సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో సాయుధ విప్లవ వీరుల్లో భగత్‌సింగ్, రాజ్‌గురువు, సుఖదేవ్‌లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారన్నారు. భగత్‌సింగ్ పోరాటం స్ఫూర్తి దాయకం అన్నారు. విశ్వవిద్యాలయాల్లో ప్రజాస్వామ్య విలువలపై దాడి జరుగుతోందన్నారు. అనంతరం 15 మందితో నూతన డివిజన్ కమిటీని ఎంపిక చేశారు.




# సంక్షేమ పథకాలను గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/భద్రాచలం : ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను గిరిజన యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శనివారం ఐటిడిఏ ప్రాంగణంలోని జయదుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి దేవాలయం ఎదుట నెలకొల్పిన శ్రీ దుర్గాభవాని సెంట్రింగ్ బ్రిక్స్ యూనిట్‌ను ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకులు రూ.25 లక్షల వ్యయంతో రూ.15 లక్షల సబ్సిడితో సెంట్రల్‌బ్రిక్ యూనిట్‌ను యువత కలిసి కట్టుగా జీవనోపాధి కోసం యూనిట్ నెలకొల్పుకోవడం ఆనందంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు యూనిట్ ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. కావాల్సిన ముడి సరుకును తక్కువకు కొనుగోలు చేసి మన్నికగల సరుకును తయారు చేసి విక్రయించాలని సూచించారు. అనంతరం సిమెంట్ ఇటుకలు తయారు చేసే యూనిట్, సామాగ్రిని ఆయన పరి శీలించి ఇటుకలు రవాణా చేసే వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహాయప్రా జెక్టు అధికారి డేవిడ్ రాజ్, జేడిఎం హరికృష్ణ, యూనిట్ సభ్యులు రాజు, వెంకటమ్మ, మహేశ్వరి, నాగరాజు, అశోక్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 47వ డివిజన్‌లో మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు జాకీర్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో దానం చేయడం ప్రతి ఒక్క ముస్లిం ధర్మమని ఆయన తెలిపారు. ఆకలి బాధలు తెలియడం కొరకే ఉప వాస దీక్షలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, ఎస్‌కె యూసఫ్, ఘంట సాల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఐటియుసి అభ్యున్నతికి జోసఫ్ సేవలు మరువలేనివి





ప్రజాపక్షం/ఇల్లందు: సింగరేణి ఉద్యోగిగా, ఎఐటీయూసీ సంఘం గెలుపుకు కొత్తూరు జోసఫ్ చేసిన సేవలు మరువలేనివని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ షాబీర్‌పాషా పేర్కొన్నారు. పట్టణంలోని సీఎస్‌ఐ చర్చిలో శనివారం జరిగిన దశదిన కర్మలో యన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్మిక సంఘం నాయకుడిగా కార్మికుల సమస్యలకోసం నిరంతరం పోరాటం చేశారని గుర్తు చేశారు. తాను బతికి ఉన్నంతకాలం సింగ రేణిలో ఎఐటీయూసి గెలుపుకు శ్రమించారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్య దర్శి కె.సారయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, జిల్లా నాయకులు దేవరకొండ శంకర్, వలీ, విజయ్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల్లో భారీ అవినీతి



**-అజీజ్ వెంచర్ వైపు చూడని అధికారులు**
**-విచారిస్తే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి..**





**ప్రజాపక్షం/వైరా :** ఆ వెంచర్ ఓ ప్రత్యేకత. ఆ వెంచర్ తప్పుడు ధృవీకరణ పత్రాలకు రూపకల్పన. ఆ వెంచర్‌కి అధికారి తప్పుడు ధృవీకరణ పత్రాలతో పుట్టిన వెంచర్. ఏమిటి అని అనుకుంటున్నారా అవునండి ఇది నిజమే. వైరా మున్సిపాలిటీ పరిధిలోని 8 వార్డులో బ్రాహ్మణపల్లి సమీపంలో ఉన్న అజీజ్ వెంచర్ అంతా ఓ మాయా ప్రపంచం. ఆ మాయ ప్రపంచాన్ని సృష్టించింది. దానికి తప్పుడు ధృవీకరణ పత్రాలను అందించింది. ఓ బాద్యత గల ప్రభుత్వ అధికారి. ఆ ప్రభుత్వ అధికారి ప్రస్తుతం ముదిగొండ మండలంలో విధులు నిర్వహిస్తున్నాడు. వివరాల్లోకి వెళితే వైరా మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో ఉన్న అజీజ్ వెంచర్ మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత దానికి రూపకల్పన చేశారు. పూర్తిస్థాయిలో అప్పటివరకు ఎలాంటి అమనుమతులు ఆర్బాటం చేయకుండా ఉన్న ఆ వెంచర్ నిర్వాహకులు వైరా మున్సిపాలిటీ ఏర్పడక ముందు సోమవారం గ్రామపంచాయతీ ఈవోగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తిని కలుసుకోవడంతో వారి మధ్య జరిగిన ఓ రహస్య ఒప్పందమే అజీజ్ వెంచర్ ఏర్పాటు. ఆ బాధ్యత గల ప్రభుత్వ అధికారి సోమవారం గ్రామపంచాయతీ ఈవోగా సమయంలోనే అనుమతులు తీసుకున్నట్టు ఎలాంటి రికార్డుల్లో నమోదు చేయకుండా తప్పుడు ధృవీకరణ పత్రాలను మంజూరు చేయడం జరిగింది. ఆ వెంచర్ ఏర్పాటుకు ఇచ్చిన అనుమతులు ఎక్కడ రికార్డుల పరంగా కనిపించవు. ఎందుకు అంటే అది మాయా ప్రపంచంని సృష్టించే అద్భుతమైన మాయల వెంచర్. మున్సిపాలిటీకి ఏర్పడిన తర్వాత పెద్ద ఎత్తున టాక్స్ చెల్లించాల్సి వస్తుందని గ్రహించిన వెంచర్. నిర్వాహకులు ప్రభుత్వాన్ని మైమరిపించే విధంగా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ మున్సిపాల్ ఆదాయాన్ని మింగేస్తూ వెంచర్ ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేశారు. అప్పటి వరకు వ్యవసాయ భూములుగా ఉన్న ఆ ప్రాంతాన్ని రియల్ వ్యాపారం కోసం వెంచర్ ఏర్పాటు చేశారు. అజీజ్ వెంచర్‌లో తప్పుడు అనుమతులు ఉన్నాయని తెలిసినా ఆ వెంచర్‌కు చకచకా ఇంటి నెంబర్లను ఏర్పాటు చేయడం కూడా జరిగింది అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంటి నెంబర్లు ఏర్పాటులో బాధ్యత కలిగిన మున్సిపాలిటీ అధికారులు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు కీలక పాత్ర పోషించారు. అయ్యా జిల్లా కలెక్టర్ సారు వైరా మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు బ్రాహ్మణపల్లిలో ఉన్న అజీజ్ వెంచర్‌లో అంత అవినీతి దాగి ఉంది. మీరు ఒక్కసారి ఈ వెంచర్‌పై దృష్టి సారిస్తే జరిగిన వాస్తవాలను పూర్తిగా బయటకు తీస్తే అధికారులు అవినీతి బయటపడుతుంది. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో జిల్లా అధికారులు జోక్యం చేసుకొని అనుమతుల సంగతేంటో చూడండి. అదేవిధంగా సూత్రధారి అయిన ఆ ప్రభుత్వ అధికారిపై కూడా చర్యలు చేపట్టాలి. అప్పుడు ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతూ మోసం చేసిన వారి బాగోతం మొత్తం బయటపడుతుంది.

## కృషిపట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

**డాక్టర్ కాపా మురళీ కృష్ణ**



**ప్రజాపక్షం/వైరా :** కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని వైరా లయన్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ అన్నారు. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించాలని తపనతో ఉన్న ధర్మసోత్ మోతి కమార్‌ను మురళీకృష్ణ అభినందించారు. వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ దత్త సాయి మందిరంలో శనివారం ఎవరెస్ట్ శిఖరం అధిరోహించేందుకు సిద్ధంగా ఉన్న మోతికుమార్‌ను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పదివేల రూపాయల ట్రావెల్ బ్యాగ్ ఆర్థికసహాయం క్లబ్ సహకారంతో అందించారు. చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ మాట్లాడుతు మోతికుమార్ పర్వతారోహణ చేసి తెలంగాణ ఖ్యాతిని ఇనుమడింపచేయాలని అన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన ఆర్థిక స్తోమత లేకపోయినా ఏదో ఒకటి సాధించాలనే తపనతో ఈ మార్గాన్ని ఎంచుకున్నాడని అన్నారు. మోతికుమార్‌కు ప్రతిఒక్కరు అండగా నిలవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జీఎస్టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, పెనుగొండ ఉపేందర్‌రావు, క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్, డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి, మాదినేని సునీత, వై బుచ్చిరామారావు, గద్దె నీరజ, నూకల ప్రసాదరావు, చింతోజు నాగేశ్వరరావు, కట్ల సురేష్, చెరుకూరి శ్రీనివాసరావు, కొల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల 13వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. డిజిటల్ లైట్ల వెలుగులతో భారీ సెట్టింగ్స్‌తో వార్షికోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. శనివారం పాఠశాల మైదానంలో జరిగిన వేడుకల్లో స్వాగత నృత్యాలతో విద్యార్థులు అతిథులకు స్వాగతం పలకారు. రాష్ట్ర హౌజింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, ట్రెస్మా జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు, పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్యలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్బంగా చింతనిప్పు కృష్ణచైతన్య అధ్యక్షతన జరిగిన సభలో మువ్వా విజయ్‌బాబు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునీక ప్రపంచంలో విద్యార్థులను ఉన్నతంగా అభివృద్ధి అయ్యేలా తీర్చిదిద్దడానికి పాఠశాల చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యను అందించడం ద్వారా విద్యార్థుల్లో చురుకుదనం పెరిగి ఉత్తమంగా రాణించగలుగుతారన్నారు. డిఈవో సోమశేఖర శర్మ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను మార్కుల కోసం కాకుండా గ్రామ సమూపార్జనకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతో పాటు నైపుణ్యాలను, వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి , తల్లిదండ్రులకు గౌరవం పెంచేవిధంగా ఎదగాలన్నారు. స్మార్ట్‌కిడ్జ్‌లో విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడానికి యజమాన్యం రూపొందించిన ప్రణాళికలు అభినందనీయమన్నారు. తల్లిదండ్రులు పాఠశాల యజమాన్యానికి ఎల్లప్పుడు సంపూర్ణ సహకారాన్ని అందించాలన్నారు. ఇన్‌స్పైర్, ఎక్స్‌పో, నేషనల్ ఒలంపియాడ్స్, వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. యుకెజి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే పట్టాలను అతిథులు అందించారు. సభ అనంతరం విద్యార్థులు ప్రదర్శించని సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య తమ పాఠశాలలో అందిస్తున్న విద్యాబోధన గురించి 13 సంవత్సరాలుగా పాఠశాల యొక్క పురోభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి త్రిముఖ పోటీ

**ప్రజాపక్షం/ఇల్లందు:** ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి త్రిముఖ పోటీ నెలకొంది. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాలనుసారం ఇల్లందు కోర్టు నందు 202526 సంవత్సరానికి గాను న్యాయవాదుల ఎన్నికలకు నామినేషన్లు దాఖలైనవి. ముఖ్యంగా అధ్యక్ష పదవికి త్రిముఖ పోటీ నెలకొంది. అధ్యక్ష పదవికిగాను నామినేషన్లు బి.రవికుమార్ నాయక్, కాంపల్లి ఉమామహేశ్వరరావు, కలవల సుధాకర్ రేసులో ఉన్నారు. ప్రధాన కార్యదర్శికి కీర్తి కార్తిక్, సువర్ణపాక సత్యనారాయణ, కోశాధికారికి మూడు వినోద్, సపవత్ బన్సీలాల్ నామినేషన్ రేసులో ఉన్నారు. వీరి భవితవ్యం ఈనెల27న జరగబోయే బార్ ఎన్నికల్లో తేలనుంది. ఉపాధ్యక్షుడిగా ఎస్.కె.ఎం. డి.కాసిం, సంయుక్త కార్యదర్శిగా సీహెచ్ నవీన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో మొత్తం 50మంది న్యాయవాదులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఎన్నికల అధికారులుగా సీనియర్ న్యాయవాదులు ఎన్.చెన్నకేశవరెడ్డి, దంతాల ఆనంద్ వ్యవహరించనున్నారు.

## రామయ్య తలంబ్రాలకు విశేష స్పందన



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** భద్రాచలం రామయ్య కళ్యాణ తలంబ్రాలు ఆర్టిసి కార్గో ద్వారా ఇంటి వద్దకు అందించే కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని ఇప్పటి వరకు మూడువేల మంది బుక్ చేసుకున్నారని ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మంజిల్లాల కార్గో మేనేజర్ రామారావు శనివారం తెలిపారు. ఏప్రిల్ ఆరున భద్రాచలంలో అత్యంత వైభవంగా జరగబోయే శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణానికి సంబంధించి ముత్యాల తలంబ్రాలను ఇంటి వద్దకే చేరవేయాలని ఆర్టిసి లాజిస్టిక్ (కార్గో) నిర్ణయించిందన్నారు. ఈనెల 15న టిజిఎస్ ఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్ చేతుల మీదుగా శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ తలంబ్రాల బుకింగ్‌ను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రూ. 151 చెల్లింపుతో రెండు ముత్యాలతో కూడిన తలంబ్రాలను బుక్ చేసుకోనుటకు అన్ని ప్రధాన బస్టాండ్లలో బుకింగ్స్‌ను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. వారం రోజుల్లోనే ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా మూడువేల మంది బుక్ చేసుకున్నారని ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఆయన తెలిపారు. రెండు ముత్యాలతో కూడిన కళ్యాణ తలంబ్రాలు కేవలం రూ. 151 ఇంటి వద్దకే చేరుస్తామని ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రఘునాథపాలెం మండలానికి సంబంధించి మంజూరైన చెక్కులను రఘునాథపాలెం మండల సమన్వయ కమిటీకి అందజేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు రఘునాథపాలెం మండలంలో 24 మంది బాధితులకు మంజూరైన రూ. 10.75 లక్షల చెక్కులను కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల యుగంధర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం రఘునాథపాలెం మండల సమన్వయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, గుత్తా వెంకటేశ్వర్లు, రావూరి సైదబాబు, సమన్వయ కమిటీ బాధ్యులు వాంకుడోత్ దీపక్, బండి వెంకన్న, చెరుకూరి పూర్ణచందర్‌రావు, దారవత్ రామ్మూర్తి, రెంట్యాల ప్రసాద్, తేజావత్ వెంకన్న, ఎండి ఆశ్రీఫ్, పూర్ణ, లక్ష్మ ణ్, బొమ్మ ఉదయ్, తుపాకుల శ్రీను, బానాల లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** ఉగాది పర్వదినం సందర్భంగా సుబ్లేడ్ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో మూడు జిల్లాల క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఈనెల 26న నిర్వహించబడుతుందని క్రికెట్ నిర్వాహక కమిటీ సభ్యులు బత్తుల వెంకటనారాయణ తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో గెలుపొందిన మొదటి జట్టుకు లక్ష రూపాయల నగదు బహుమతి అందించబడుతుందని ఈ బహుమతిని గంధసిరి విజయ్ అందిస్తారని రెండో బహుమతి 50 వేల రూపాయలు ఈ బహుమతిని సంగబత్తుల శ్రీనివాస్ రెడ్డి అందిస్తారని మూడవ బహుమతి 30 వేల రూపాయలు తీగలపల్లి శ్రీను అందిస్తారని నాలుగవ బహుమతి 20000 రూపాయలు బత్తుల వెంకటనారాయణ అందిస్తారని తెలిపారు. పోటీలో పాల్గొనే జట్లు ఎంట్రీ ఫీజు 4000 రూపాయలు చెల్లించాలని ఎవరు కిట్టు వారే తెచ్చుకోవాలని ప్రతి ఆటలో కొత్త బాలును నిర్వాహకులు అందిస్తారని ఒక ఆటలో ఆడిన క్రికెట్ ప్లేయర్ మరో ఆటోలో ఆడరాదని నాయ నిర్ణయిత ఎంపైర్ నిర్ణయిస్తారని ఆయన నిర్ణయానికి ప్రతి జట్టు కట్టుబడి ఉండాలని టోర్నమెంట్ లో పాల్గొనే ప్రతి జట్టు సమయపాలన పాటించాలని తెలిపారు. 26న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం రోజు సుబ్లేడు గ్రామ పెద్దలు కాంగ్రెస్ జిల్లా నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి ప్రారంభిస్తారని వారు తెలిపారు.